# 67

# పరలోకముకొరకైన బెంగ

## (21:22-22:5)

నీకు యింటిమీద ఎప్పుడైన బెంగ కలిగిందా? నాకు అనేకసార్లు కలిగింది: టెక్సాస్‌లో, న్యూయార్క్‌లో, యూక్రేనులో, యింకా యితర స్థలాల్లో.[1] ఇక్కడ ఎక్కువ ముఖ్యమైన ప్రశ్న: పరలోకంకొరకై నీకు ఎప్పుడైనా బెంగ కలిగిందా? మన గత పాఠం యొక్క ఆరంభంలో, "ఆత్మ యొక్క గృహము" అనే James Rowe యొక్క పాటను ప్రస్తావించాను. ఆ పాటలో ఈ మాటలు చేర్చబడ్డాయి: "తరచుగా తుఫానులో మనం ఒంటరిగా ఉండి, యింటికొరకు నిట్టూర్పుతో, నీ కొరకు వాంఛిస్తూ."[2]

మన గత పాఠంలో "ఆత్మ యొక్క గృహము" సౌందర్యంతో ధగధగ మెరిసిపోతుందను కొన్నాం. మహిమతో ప్రకాశించుతూ, ప్రేమతో నిండినదైయుంటుందని యిప్పుడు మనం చూస్తాం. దైవ ప్రేరేపితమైన యోహాను వర్ణన అక్కడికి వెళ్లాలనే భారంతో ప్రతి హృదయాన్ని బాధిస్తుంది.

### మహిమతో ప్రకాశిస్తుంది (21:22-27)

**దేవుని మహిమ (22-25 వచనాలు)**

మన గత పాఠంలో, ప్రశస్తమైన రత్నాలు, ఖరీదైన లోహాలను గూర్చి అనుకున్నాం. పరలోకాన్ని పరలోకంగా చేసేది బంగారమో రత్నాలో కాదు గాని, దేవుని ప్రసన్నతయే. వచనం 22లో మనం యిలా చదువుతాం, "దానిలో ఏ దేవాలయమును నాకు కనబడలేదు,[3] సర్వాధికారియైన దేవుడగు **ప్రభువును** గొఱ్ఱెపిల్లయు దానికి దేవాలయమై యున్నారు."[4] ఆ పట్టణం కట్టకడపటి "అతి పరిశుద్ధమైన స్థలమైయున్నదని" మనం యింతకు ముందే అనుకున్నాం. దానికి దేవాలయం లేదు ఎందుకంటె, అదే దేవాలయం.[5] అది దేవుని నివాస స్థలం; అక్కడ దేవుడు తన ప్రజలను కలిసికొంటాడు.

యోహాను యింకను యిలా అన్నాడు, "ఆ పట్టణములో ప్రకాశించుటకై సూర్యుడైనను చంద్రుడైనను దానికక్కరలేదు; దేవుని మహిమయే దానిలో ప్రకాశించుచున్నది; గొఱ్ఱెపిల్లయే[6] దానికి దీపము. జనములు దాని వెలుగునందు సంచరింతురు; ... (అక్కడ రాత్రి లేనందున) దాని గుమ్మములు పగటివేళ ఏమాత్రమును వేయబడవు" (23-25 వచనాలు).[7]

యోహాను దినాల్లో, పట్టణపు గవునులు రాత్రివేళ మూయబడియుంటాయి. పరలోకపు ద్వారములు ఎన్నడూ వేయబడవు,[8] ఎందుకంటె "అక్కడ రాత్రి ఉండదు." దేవునియొక్కయు

గొఱ్ఱెపిల్లయొక్కయు మహిమ ప్రతి వీధిని. ప్రతి మూలను చొరబడిపోతుంది.

**జనముల మహిమ (24, 26 వచనాలు)**

24వ వచనం మొదటి భాగం పరలోకపు మహిమ యెదుట "జనములు సంచరింతురు" అని ఉంది. ఆ వచనం యిలా కొనసాగింది, "భూరాజులు తమ మహిమను దానిలోనికి తీసికొనివత్తురు." "జనములు తమ మహిమను ఘనతను దానిలోనికి తీసికొని వచ్చెదరు" అని 26వ వచనం అంటుంది. ఇక్కడ సింబాలిజం ఏమంటె, తమకంటె అధికుడైన రాజుయొక్క ఆధిపత్యాన్ని అంగీకరించు, సామంతరాజులు ఆయనకు కప్పం చెల్లించినట్టుంది. ప్రకటన అంతటిలో ప్రభువు జనములపై రాజైయున్నాడనియు, ఏదోయొక దినాన ప్రతి ఒక్కరు ఆయన ఆధిపత్యాన్ని అంగీకరిస్తారనియు నొక్కి వక్కాణించబడింది (2:26; 12:5; 15:3, 4). భూరాజులందరిలో మహా బలాధికారము గలవారు వారి మహా గొప్ప నిధులను తెచ్చి సింహాసనము ఎదుట వాటిని ఉంచి దేవుని రాజులకు రాజును ప్రభువులకు ప్రభువని ఒప్పుకొనుటను ఊహించి చూడు. సమస్త మహిమ దేవునికి చెందుతుందని, మహిమ అంతా పరలోకంలోనే ఉంటుందని ఈ సింబాలిజం అంటుంది.

"జనములు" [నేషన్స్] అనే మాటను, తీసికొని, ఈ లేఖన భాగము సార్వత్రిక రక్షణను ప్రకటిస్తున్న కొందరు విషాదకరంగా పోకస్ చేశారు. "జనములని" ప్రకటనలో ఉపయోగింపబడింది సాధారణంగా అవిశ్వాసులకు ఉపయోగింపబడినట్టు వారు సూచిస్తారు (11:2, 9, 18; 14:8; 16:19),[9] వారు విశ్వసించినా, విశ్వసింపకపోయినా, 21:24 మనుష్యులందరు రక్షింపబడతారని వారు తీర్మానించారు – ఇది వారు ఎలా చేస్తారో నాకు తెలియదు. ఎందుకంటె "గొఱ్ఱెపిల్లయొక్క జీవగ్రంథమందు వ్రాయబడిన వారే[10] దానిలో ప్రవేశింతురు గాని నిషిద్ధమైనదేదైనను, అసహ్యమైనదానిని అబద్ధమైన[11] దానిని జరిగించువాడైనను దానిలోనికి ప్రవేశింపనే ప్రవేశింపరు" అని వ్రాయబడింది (27 వ.).

"ప్రతి జనములోను" ప్రభువైన యేసునందు విశ్వసించి ఆయన రక్తములో కడగబడినవారు ఉన్నట్టు ప్రకటన భోదిస్తుంది (5:9; 7:9). "జనములనుండి" నిజమైన "మహిమ" భూమిమీద "వెలుగులో" నడిచిన ప్రతి జాతి మనుష్యులనుండి ప్రకాశించింది (1 యోహాను 1:7), పరలోకమందు "[ఆయన] వెలుగునందు సంచరించువారితో" కొనసాగుతుంది (ప్రకటన 21:24).

సమస్త మహిమకు మూలమైనవాడు దేవుడే అనుకో (4:11). మరి యింకా ఏ మహిమయైనను ఆయన మహిమయొక్క ప్రతిబింబమైయుంది.

## ప్రేమతో నిండియుండు (22:1-5)

ఈ పాయింటువరకు, పట్టణాన్ని యోహాను దూరంనుండి చూడ అనుమతించ బడ్డాడు. 22:1–5లో, దేవుడు తన పిల్లలకొరకు ఏది సిద్ధపరచియుంచాడో ఆ క్షణిక

దర్శనం కొరకు యోహాను లోపలికి ఆహ్వానింపబడినట్టున్నాడు. (పేజీ 179 చూడు.)

**పరలోక సంబంధమైన ఏర్పాటు (1–3ఎ వచనాలు)**

పట్టణంయొక్క పరిమాణం అనేకమంది నివాసులు – అవసరతలలో ఉన్న నివాసులు – దేవుడు వారి ప్రతి అవసరత తీర్చడానికి ఏర్పాటు చేశారు. "ప్రాణానికి మూడు ప్రాథమిక వస్తువులు అవసరం: నీరు, ఆహారము, ఆరోగ్యము."[12] 22వ అధ్యాయం మొదటి వచనాలలో దేవుడు ఈ మూడింటిని ప్రసాదిస్తున్నట్టు చెప్పబడింది – పట్టణంనుండి రూప చిత్రం "దేవుని పరదైసుకు" మార్చబడింది (2:7). (అందమైన పార్కు పట్టణం వేసి రెండింటిని ఏకం చేయమని చిత్ర లేఖకుడైన Brian Wattsను అడిగాను.)

"జీవజలముల నది దేవునియొక్కయు గొఱ్ఱెపిల్లయొక్కయు[13] సింహాసనము నొద్దనుండి ఆ పట్టణపు రాజవీధిమధ్యను ప్రవహించుట" ఆ దూత యోహానుకు చూపాడు (1 వ.). వారెన్నడు ముసలిగా కాకుండ "యౌవనంగా ఉండే కథలోని నీటిబుగ్గకొరకు" వెదకుతూ దాన్ని వెదకడంలోనే అశువులు బాసినవారున్నారు. దాన్ని కనుగొనడంలో వారు ఎందుకు తప్పిపోయారంటే, భ్రమింపజేసిన ఆ "నీటి బుగ్గ" భూమిమీద లేదు, పరలోకంలో ఉందని వారు గ్రహించారు; జీవపు ఊటయైన సింహాసనమునుండి అది ప్రవహిస్తుంది.

తరువాత, "ఆ నదియొక్క ఈవలను[14] ఆవలను జీవవృక్షముండెను;[15] అది నెలనెలకు ఫలించుచు పండ్రెండు కాపులు కాయును"[16] (2ఎ వ.). పాపమువలన నరులు జీవ వృక్షాన్ని పోగొట్టుకున్నారు (ఆదికాండము 2:9; 3:6, 22–24), మరియు నరజాతి శాపంక్రింద ఉంచబడింది (ఆదికాండము 3:16–19 చూడు). ఏదియెలాగున్నా, పరలోకంలో, "ఇక మీదట శాపగ్రస్తమైనదేదియు దానిలో ఉండదు" (ప్రకటన 22:3ఎ),[17] మరియు జీవ వృక్షము పునరుద్ధరింపబడింది (2:7; 22:14, 19 చూడు).[18]

ఆ పట్టణపు పౌరులను ఆ వృక్షములోని ప్రతి భాగము ఆశీర్వదించింది. దాని మధురమైన ఫలము వారి ఆకలిని తీర్చింది. దాని ఆకులు "జనములను స్వస్థపరచుటకై" వినియోగించును (ప్రకటన 22:2బి). పరలోకంలో ఏ భావంతో వారు "స్వస్థపరచ బడతారు"? పాపము శాపము తెచ్చినందును, పాపము తొలగించబడడం తనలో తానే "స్వస్థత."[19] భౌతికమైనదియు మానసికమైనదియునైన వ్యధనుండి స్వస్థత మనుష్యులు పొందగోరినప్పుడు, పరలోకంలో శరీరము యొక్కయు, మనస్సుయొక్కయు ఆత్మయొక్కయు రుగ్మతలు స్వస్థపరచబడునని యిది వాగ్దానమైయుంది. పరలోకంలో, మనం ఎల్లవేళల మంచి ఆరోగ్యం అనుభవిస్తామని దీన్నిబట్టి నిశ్చయం కలిగియుంటాం!

**పరలోక సంబంధమైన ప్రసన్నత (3ఎ, బి, 4 వచనాలు)**

ఆదికాండము 3 యొక్క శాపం శ్రమ జీవనము కన్నీరు పుట్టించింది (ఆదికాండము 3:16–19), ఆ శాపంలో మహా భయంకరమైన భాగం దేవునినుండి దూరమగుట వేరుచేయబడుట (ఆదికాండం 3:23, 24; యెషయా 59:2 చూడు). తోటలోని సన్నిహితమైన సహవాసంలో దేవుడు నరునితో "నడచాడు" (ఆదికాండం 3:8 చూడు).

పరలోకమందు చివరకు శాపం తొలిగించబడింది (ప్రకటన 22:3ఎ), "దేవుని యొక్కయు గొఱ్ఱెపిల్ల యొక్కయు" సింహాసనము అక్కడ ఉంటుంది (3బి వ.).

ఆ పట్టణ పౌరులు ఆయన "ముఖ దర్శనము చేయుచుందురు" (4ఎ వ.). భూమిమీద ఏనరుడును దేవుని ముఖము చూడ అనుమతించబడలేదు (నిర్గమకాండము 33:20, 23), కాని ఒక దినాన "హృదయశుద్ధిగలవారు దేవుని చూచెదరు" (మత్తయి 5:8). హెబ్రీయులైన క్రైస్తవులకు రచయిత దేవుని చూడడాన్ని గూర్చి మాట్లాడాడు (హెబ్రీయులకు 12:14). చేప నీటిలో నివసించునట్టును, పక్షి ఆకాశమున ఎగురునట్టును ఎలాగో, ఆలాగే ఆత్మలు దేవుని ప్రసన్నతలో వర్ధిల్లుతాయి. ఇది పరలోకము యొక్క మహా గొప్ప దీవెనయై ఉంది (21:3, 4లను తిరిగి చదువు). "పరలోకపుసారము దేవునితోను, ఆయన కుమారునితోను ఉండడమే."[20]

ఆ తరువాత ఈ స్వరము చేర్చబడింది: "ఆయన నామము వారి నొసళ్లయందుండును" (22:4). ఇది సొంతగాని తనాన్ని సూచిస్తుంది. మనం ఆయనకు చెందినవారమైయున్నాం (3:12; 7:3 చూడు). పైగా, అది పోలికను గుప్తం చేస్తుంది: ఆయన సన్నిధానంలో ఆయన పోలికగా మార్చబడతాం.[21] ఇదే సాతాన్ని యోహాను తన పత్రికలో ఒక దానియందు వ్యక్తపరచాడు: "ప్రియులారా, యిప్పుడు మనము దేవుని పిల్లలమైయున్నాము. మనమిక ఏమవుదుమో అది ఇంక ప్రత్యక్షపరచబడలేదు గాని ఆయన ప్రత్యక్షమైనప్పుడు ఆయన యున్నట్లుగానే ఆయనను చూతుము గనుక ఆయనను పోలియుందుమని యెరుగుదుము" (1 యోహాను 3:2).[22]

### పరలోకసంబంధమైన ఉద్దేశం (4ఎ వ.)

4వ వచనంలోని మరొక ప్రయోగాన్ని అలక్ష్యంచేయగోరం: "ఆయన దాసులు ఆయనను సేవించుచుందురు" (4ఎ వ.)[23] పరలోకం పని కలిగియున్న – అర్థసహితమైన పనిగల చోటు. వెనుకాడినా స్థిరపరచబడినా పెర్ఫెక్షనిస్ట్‌గా, ప్రభువుకు చేసే నా అపరిపూర్ణమైన నిరంతర సేవల విషయంలో నేను కలతపరచబడుతున్నాను; కాని ఆ పట్టణంలో – ఆ పరిపూర్ణమైన వాతావరణంలో – నా సేవలు ఎలాగుండాలో కడకు అలా ఉండబోతాయని నిరీక్షిసున్నాను. దేవుని స్తుతించడమనేది గాక, నేను, నీవు మరి ఏమి చేయడానికి పిలువబడతామో నిశ్చయంగా తెలియదు; కాని మన ఉనికికి ఉద్దేశ ముందని లేఖన భాగం అభయమిస్తుంది.

### లోకసంబంధమైన ప్రత్యేకానుకూలత (5 వ.)

ఉత్సాహముతో కూడిన – వినయమును ప్రదర్శించు – పరలోకపు చిత్రం రెండు విషయాలతో దృఢపరచుతున్నాయి. అందులో ప్రభువు పరలోకపు వెలుగైయున్నాడని, ప్లస్ యింకొక వాగ్దానముంది. మొదటిది, "రాత్రి యికనెన్నడు ఉండదు" (5ఎ వ.). నాకైతే, రాత్రుల్లో ప్రతిది యిబ్బందిగనున్నట్టె ఉంటుంది, చీకటిలో, నా నిగ్రహం తగ్గిపోతుంది, నా బాధ ఎక్కువౌతుంది. "అక్కడ రాత్రి లేదు," దేవునికి స్తోత్రం (21:25)! పరలోక పట్టణంలో నివసించేవారికి "దీపకాంతియైనను సూర్యకాంతియైనను వారికక్కర

లేదు; దేవుడైన **ప్రభువే** వారిమీద ప్రకాశించును" (22:5బి).

చివరిగా, "వారు యుగయుగములు రాజ్యము చేయుదురు" అని మనకు తెలియజేయబడింది (5సి వ.). ప్రకటనలో ముందుగా, క్రైస్తవులు ప్రభువుతో ప్రస్తుతము ఏలుబడి చేస్తున్నట్టు చూచాం (5:10)[24] మరియు హతసాక్షులు మరణానంతరం క్రీస్తుతో కూడ రాజ్యం చేస్తున్నట్టు చూచాం (20:6). ఇప్పుడు, మన ఏలుబడి యుగయుగములు కొనసాగుతుందని మనకు చెప్పబడింది![25] మనం ఎంత ధన్యులమై ఉంటాం!

## ముగింపు

ఈ పాఠంయొక్క ఆరంభంలో, పరలోకం కొరకైన బెంగ నీకు ఉందా అని అడిగాను. ఆత్మల గృహము యొక్క దైవికమైన చిత్రాన్ని చూచాం – అందముగా ధగధగ మెరుస్తుంది, మహిమతో ప్రకాశిస్తుంది, ప్రేమతో నింపబడియుంది – ప్రశ్న ఏమంటే, వెళ్లడానికి నీకు బెంగగా ఉందా?

పరలోకంలో ఏమి సేవ చేయమని దేవుడు నీకు ఆజ్ఞాపిస్తాడో తెలియదు, కాని యిక్కడ ఆయన నన్ను ఏమి అడుగుతున్నారో నాకు తెలుసు. నా విశ్వాసము నమ్మిక ఆయనకు కావాలి; నా విధేయత నమ్మకత్వం ఆయన కోరుతున్నారు.[26] నేను దాన్ని ఆయనకు సమర్పించడానికి సిద్ధమా? మరి నీవు? తాము పరలోకం వెళ్లతామని ఒకసారి 87 శాతం నమ్మారు.[27] ప్రభువువారి లెక్కలు ఎలా ఉంటాయో (మత్తయి 7:13, 14 చూడు). ఈ విషయంలో నీవు మోసపోవద్దు; నిజంగా యథార్థంగా ఉండు: నీవు సిద్ధమేనా? నేను సిద్ధపడలేదని నేనెరిగినట్టయితే, దేవుని కృపను సద్వినియోగం చేసికొనేవరకు ఏమి తినను, నిద్రపోను. నీ స్పందన కూడ అలాగే ఉంటుందని నిరీక్షిస్తున్నా.

---

సూచనలు

[1]నీకు యింటిమీద బెంగగా ఉన్న సంఘటనను గూర్చి మాట్లాడవచ్చు. [2]James Rowe, "Home of the Soul," *Songs of Faith and Praise*, ed. Alton H. Howard (West Monroe, La.: Howard Publishing Co., 1994). [3]జయంచినవారు "దేవుని సింహాసనము ఎదుట ఉండి *రాత్రింబగళ్ళు* ఆయన ఆలయములో ఆయనను సేవింతురు" అని ముందుగా చూచాం (7:15), మన ప్రస్తుత లేఖనమైతే, దేవాలయం లేదు (21:22), రాత్రి లేదని చెప్పబడింది (22:5). సింబాలిక్ భాష (మారి పోవు స్వభావంగలదైయుంది). "రాత్రింబగళ్లు" అంటే "సమయమంతా" అని, "ఆయన ఆలయంలో" అంటే కేవలం "పరలోకంలో." ప్రకటన, 2లోని 7:15 మీద నోట్సును చూడు. [4]ఈ పాఠంలో ఫుట్ నోట్సు పాత నింబంధన లేఖనాలను యోహాను ఉపయోగించిన భాగంలో రిఫ్లెక్ట్ అయ్యింది. వీటిలో ఎక్కువ యెహెజ్కేలునుండి అయినా ఈ "మార్పును" గుర్తించు: ఆదర్శమైన తన పట్టణములోని దేవాలయ పునరుద్ధరణకు యెహెజ్కేలు ఏడు ఆధ్యాయాలు వాడాడు. యోహాను వర్ణించిన పట్టణములోనైతే "దేవాలయం లేదు." [5]ఆ పట్టణము మహిమపరచబడిన సంఘాన్ని సూచిస్తుందని గుర్తుంచుకో. క్రైస్తవ యుగంలో సంఘము దేవుని ఆలయమైయుంది, ఆ ప్రత్యేకమైన స్థలంలో ఆయన నివసిస్తాడు (1 కొరింథియులకు 3:16; ఎఫెసీయులకు 2:21). [6]దేవుడు వెలుగైయున్నాడనేదానిపై కీర్తన 36:9; యెషయా 60:19, 20; 1 యోహాను 1:5 చూడు. యేసు వెలుగైయున్నాడనేదానిమీద, యోహాను 1:9; 3:19; 8:12; 12:35 చూడు. [7]యెషయా 60:11ను పోల్చు. [8]తీర్పు దినం తరువాత జనులు వస్తూ, పోతూ ఉంటారని తెరువబడిన గుమ్మములు గుప్తం చేయవు. తెరువబడిన గుమ్మములు అనేది *భద్రత*కు సింబల్‌గా ఉంది. [9]ఫుట్‌నోట్ 17 "ప్రకటన, 3వ పుస్తకంలో,'

’ “జనము” అనే పదం “క్రీస్తుకు విరోధమైన వారిని సూచించాడని” ఉద్దేశింపబడిందని నేను అన్నాను. “సాధారణంగా” అనే మాట ప్రాముఖ్యం, అది “సాధారణంగా” కాని, ఎల్లవేళలా కాదు. [10]“తీర్పును గూర్చి నీవు ఎరుగవలసిన అయిదు వాస్తవాలు” ఈ పుస్తకంలో కన్పించే జీవగ్రంథం నోట్సు చూడు.

[11]ఇక్కడ వాడబడిన ఎక్కువ పదాలు 21:8లో కన్పిస్తాయి. “అపవిత్రత” అనేది తరచుగా విగ్రహారాధనకు ఉపయోగింపబడుతుంది, సాధారణమైన భావంతో కూడ ఉపయోగింపవచ్చు, “any thing that defileth” అని KJV అంది. [12]Ray Summers, *Worthy Is the Lamb* (Nashville: Broadman Press, 1951), 214. [13]“దేవుని యొక్కయు గెఱ్ఱెపిల్లయొక్కయు సింహాసనము” అనే ప్రయోగం ప్రకటన 22 అధ్యాయంలో మాత్రమే ఉంది (1, 3 వచనాలు), ఇద్దరు సింహాసనంపై కూర్చుంటారు అనేది ఉద్దేశం (అధికార స్థానము) గతంలో పలుసార్లు ప్రస్తావించబడింది (3:21; 12:5). [14]వీధి, నది, వృక్షము అనేవాటి స్థానం గ్రీకులో తెలుపలేదు. సాధ్యమైన ఒక విధానంలో Brian Watts చిత్రించాడు, వేరే అవకాశాలు కూడ ఉన్నాయి. పట్టణపు ప్లానింగ్ మీద పాఠంగా లేఖనం ఉద్దేశించలేదు. కాని దేవుని పోషణ ఏర్పాట్లకు అభయం. [15]కీర్తన 46:4; యెహెజ్కేలు 47:1–12; యోవేలు 3:18; జెకర్యా 14:8ల్లోని వర్ణనను చూడు. [16]NASB నా ప్రతిలో మార్జిన్‌లో: “లేక crops of fruit” అని ఉంది. ఫలాల వెరైటిమీద కాక, నిరంతర సప్లైమీద  నొక్కి చెప్పబడింది. ఏ విధంగా చూచినా, పరలోకంలో, మన ప్రతి అవసరతను ఆయన తీర్చును అని లేఖనం అంటుంది. [17]22:3ఎని జెకర్యా 14:11బితో పోల్చు. [18]జీవవృక్షము (ఏకవచనం) “నదికి ఈవల ఆవల” ఎలా ఉంటుందని కొందరు ఆశ్చర్యపడతారు. సింబాలిక్ భాషలో పొసగనట్టు కన్పించేవాటిని గూర్చి కలతచెంద నవసరం లేదు. [19]“జీవవృక్షాన్ని’ ’ కొందరు క్రైస్తవులు క్రీస్తు సిలువతో ఒకటి చేస్తారు: అప్పుడప్పుడు, క్రొత్త నిబంధనలో, “సిలువ” అని తర్జుమా చేయబడిన గ్రీకు పదం అక్షరార్థంగా “వృక్షము” లేక “కొయ్య.” (అపొస్తలుల కార్యములు 5:30;10:39; 13:29; NASB, KJVల్లో పోల్చి చూడు.) ప్రభువు యొక్క బలిద్వారా మనం స్వస్థపరచబడతాం (యెషయా 53:5 చూడు). [20]J. W. Roberts, *The Revelation to John* (*The Apocalypse*), The Living Word Commentary Series (Austin, Tex.: Sweet Publishing Co., 1974), 194.

[21]దేవుని నామం మనిషినొసలు మీద  ఉండడం వాని మనస్సును అది ఆక్రమించు కొనడమైయుంటుంది. దేవుని నామము నొసలు మీద – మనస్సు మీద పడి సర్వ వ్యక్తిత్వం మీద ప్రభావం కనుపరచుతుంది. [22]2 కొరింథీయులకు 3:18 ప్రకారం, ఆ రూపాంతరం ఈ లోకంలో ఆరంభమౌతుంది. తరువాత దీనిలో యిది సంపూర్తి చేయబడుతుంది. [23]“సేవించుట” “భక్తిపూర్వకమైన సేవను” సూచిస్తుంది “ఆయనను ఆరాధించుదురు” పరలోక సంబంధమైన సేవ విషయాలకు సంబంధించి, ప్రకటన 2లో కన్పించే 7:15 మీద నోట్సును చూడు. [24]“ప్రకటన, 1లో” “నాథా! ఎందాక?” అనే పాఠంలో 1:5, 6పై నోట్సు చూడు, ప్రకటన 2లో కన్పించే 5:10 మీద కామెంట్స్ చూడు. [25]క్రైస్తవులు యితరులపై ఏలుబడి చేస్తారనే సూచన ఏమీ లేదు; రాజ కుటుంబంలో మనం భాగమైయున్నామని అది స్థిరపరుస్తుంది. ప్రకటన, 2లో 5:10 పై నోట్సు చూడు, “క్రీస్తుతో రాజ్యము చేయుట” అని 20:6పై నోట్సు చూడు. [26]ప్రసంగంగా దీన్ని వాడితే, క్రైస్తవుడు కావడానికి విశ్వాసము విధేయతను గూర్చి చెప్పు. తప్పు చేసే దేవుని బిడ్డ పునరుద్ధరింపబడేలా చూడు. నీ హెచ్చరికలో భాగంగా 1 యోహాను 3:2, 3 మరియు హెబ్రీయులకు 12:14 నీవు ఉపయోగింప కోరవచ్చు. [27]“Oprah: A Heavenly Body?” *U.S. News & World Report* (31 March 1997): 18.

## రివ్యూ మరియు చర్చ కొరకైన ప్రశ్నలు

1. ప్రతి జనములోని నీతిమంతులు పరలోకంలో ఉంటారా? ఆయా జనములు పరలోకంలో ఉండగోరితే, భూమిమీద ఉన్నప్పుడే ఒకరితో ఒకరు సమాధానంగా కొనసాగాలా?
2. ఈ పాఠం ప్రకారం, "పరలోకాన్ని పరలోకంగా చేసేది ఏమి"?
3. మనుష్యులు బ్రదకడానికి ఏ మూడు వస్తువులు అవసరం? మనకు యింకా ఎక్కువ కావాలని తలంచుతావా 22:1, 2 ప్రకారం, పరలోకంలో ఈ ప్రతి అవసరత ఎలా తీర్చబడుతుంది?
4. 22:4ఎ ప్రకారం పరలోకంలో మనం దేవుని సేవిస్తాం. ఈ ఆలోచనా ప్రశ్నను తలంచు: అక్కడ ఏమి చేయాలని మనలను అడిగారు? (బైబిలు ఈ విషయమై ఏమియు చెప్పనందున సరియైన లేక తప్పయిన జవాబు లేదు.)
5. "పరలోకం కొరకు నీకు బెంగగా" ఉందా – నీవు అక్కడ ఉండ నిరీక్షిస్తావా?
6. నీవు పరలోకం వెళ్లడానికి సిద్ధంగా ఉన్నావా?



పరలోకపు వీధి, నది, జీవవృక్షము (22:1, 2)